# కల్పన

**A**

## అడల్ట్స్ ఓన్లీ కథ!

**ఎమ్మెస్వీ గంగరాజు**

''భా..రతీ! అచ్చంగా రతీదేవిలా ఉన్నావు సుమీ!''

''అదేమిటండీ, నా పేరుని అలా అన్యాయంగా విరిచి మరీ పలుకుతున్నారు? చల్లని, తెల్లని చదువులతల్లి పేరు నాది!''

''అవునవును. తెల్లని నైలెక్స్ చీరా, తలలో మల్లెపువ్వులూ, పండువెన్నెలా-పోతనగారి పద్యం గుర్తొస్తోంది. దేవిగారి ఒడిలో తలదాచుకోడానికి కాస్త చోటిస్తారా?''

''ఒడిలో తలపెట్టుకుని బుద్ధిగా పడుకోడానికి మాత్రమే పర్మిషన్! చిలిపి చేష్టలకి పూర్తి ప్రొహిబిషన్!''

''పెళ్లైన నెల తిరక్కుండానే కాపురం పెట్టించేసి మనకి ఏకాంతం ప్రసాదించారు మీ వాళ్లూ-మావాళ్లూ! దేనికోసం అంటావ్ మరి? నిన్నూ నన్నూ ఆమడ దూరంలో ఉంటూ కాపురం చెయ్యమనా వాళ్ల ఉద్దేశం?''

''మీరింత దూకుడుగా ఉంటారని ఊహించి ఉండరు మా వాళ్లు. లేకపోతే మా బామ్మనైనా నాకు కాపలా ఉంచేవాళ్లు. ఆ పద్యమేదో మాకూ వినిపించండి. సాంప్రదాయ సాహిత్యమంటే మాకూ మక్కువే-చెవులూ ముక్కూ కోసుకునేటంత కాకపోయినా.''

''శారద నీరదేందు ఘనసార పటీర మరాళ మల్లికాహార తుషార ఫేన రజతాచల... ధవళ ధవళ అయిన ఆ సారస్వత లక్ష్మిని దర్శించగోరి ప్రపంచంలోని తెల్లటి వస్తువులన్నిటినీ ఈ పద్యంలో రాశిగా పోసాడు పోతన మహాకవి-ఈ అపురూప సౌందర్యరాశిని వర్ణించడానికి ఒక్క వస్తువునీ మిగల్చకుండా.''

''అదిగో, మెల్లగా మంచి మాటల్లో ముంచి ఆ చిలిపి చేష్టలేమిటి? నేను దూరంగా కూర్చుంటాను అలాగైతే.''


''వద్దు. బుద్ధిగా ఉంటా. ఇలా ఈ పండు వెన్నెల్లో నీ ఒడిలో తల దాచుకుంటే మబ్బుల్లో విహరిస్తున్నట్టుంటుంది. ఆ అనుభూతికి దూరం కాలేను.''

''అలా అంటూనే.. అదిగో మళ్లీ! నాకు డ్రెస్సులే కానీ చీరలు కట్టుకునే అలవాటు లేదు. మీరిష్టపడతారని అర గంట కష్టపడ్డాను ఈ కుచ్చెళ్ళు అమర్చుకోడానికి. అర నిముషంలో చెదర గొట్టేసారు.''

''పిచ్చిదానా, అందమైన ఈ కుచ్చెళ్లూ, సువాసనలు వెదజల్లే తలలోని మల్లెలూ, ఇలా నలిగిపోతూనే ప్రేయసీ ప్రియులు పొందే రసానుభూతికి ప్రత్యక్ష సాక్షులుగా ఉంటాయట!''

''ఓహో! అలాగా! ఎవరు చెప్పారో?''

''ఎవరు చెప్పడమేమిటి? అధర్వణ వేదం అయిదో అధ్యాయంలో ఉంది!''



''మాటల్లోనూ చేతల్లోనూ గెలుపు మీదే! ఒప్పుకున్నాం కాని ఆ చేతివేళ్లు ఏమిటో వెతికేస్తున్నాయ్! దయచేసి కాస్త వాటిని అదుపులో పెడతారా, మహానుభావా?''

''రసపట్టులో తర్కం కూడదు- అని ఆరవ అధ్యాయంలో ఉంది. దానినే అన్నగారు కూడా మాయాబజార్ సినిమాలో ఉటంకించారు. నువ్వా

సినిమా చూళ్లేదూ?''

''మీలాంటి ప్రియులతో ఏకాంతంగా ఉన్నప్పుడు కాస్త ఎడంగా కూర్చోవాలని కూడా ఆ పక్క-అధ్యాయం- అదే, ఏడవ అధ్యాయంలో ఉంది. పాపం, మీరు చూడలేదేమో ఇంతవరకూ. ఇక లేచి, కాస్త దూరంగా జరిగి కూర్చుంటే సంతోషిస్తాం.''

''కట్టుకున్న భర్తని ఇలా దూరంగా ఉండమనడం అన్యాయం''

''మరి ఆ చేతి వేళ్లని కాస్త అదుపులో ఉంచండి.''

''చేతివేళ్లనైతే అదుపులో ఉంచగలను కాని ఇంతటి అనువైన సమయంలో చేతలనెలా అదుపు చెయ్యగలను చెప్పు?''

''అబ్బా! సాయంత్రం నుండీ ఈ ఎక్కిళ్లతో చచ్చిపోతున్నాను. ఇప్పుడు ఊపిరి కూడా పీల్చుకోనీకుండా ఏమిటండీ ఈ కౌగిలింత?''

''పంతమైనా పరిష్వంగమైనా పటిష్టంగా ఉంటేనే రక్తి కడుతుందట!''

''ఇది కూడా అధర్వణ వేదమే చెప్తోందా?''

''మరే! సరేకాని, ఇందాకటి నుండీ చూస్తున్నా. ఏమిటీ ఎక్కిళ్లు? మంచినీళ్లు ఒక గ్లాసు తాగలేకపోయావా?''

''ఒకటేమిటి? రెండున్నర గ్లాసులు తాగేను.''

''కాస్త పంచదార నాలుక మీద వేసుకుంటే తగ్గేవి కదా!''

''అదీ అయింది.. అబ్బా! మీసం గుచ్చుకుంటోంది''

''కల్పన కూడా ఇదే మాటనేది సుమీ!''

''కల్పనా? ఆమెవరు?''

''నేను పీజీ చేస్తున్నప్పుడు నా బేచ్ మేట్! ఆరోజుల్లో మా కాలేజ్ బ్యూటీ!''

''అలాగా! నేను మన పెళ్లిచూపుల్లోనే అనుకున్నాను.. ఈ సుందరాంగుని చుట్టూ కనీసం ఇద్దరు ముగ్గురైనా ముద్దుగుమ్మలు వెండబడుంటారని. నా అంచనా కర్టక్టే! లెండి, గెటప్! కాస్త దూరంగా జరగండి''

''ఇది కాంప్లిమెంటా? కసురుకోడమా?''

''కాంప్లిమెంటూ కాదు, కారప్పొడీ కాదు. ముందు ఆ కల్పన విషయం విపులంగా చెప్పండి. తర్వాతే మిగిలిన కార్యక్రమం''

''ఏదో నోరు జారి అనేసాను కాని చెప్పడానికేముంటాయ్? కుర్రతనంలోవి ఏవో కొన్ని చిలిపి అనుభవాలు. వాటిని పట్టించుకోకూడదు''

''మరి పెళ్లిచూపులయ్యాక మనం ఏకాంతంగా మాట్లాడుకున్నప్పుడు అపర ప్రవరాఖ్యుణ్ణని సెలవిచ్చారు ఆనాడు? అబద్ధం చెప్పి నన్ను పెళ్లి చేసుకున్నారు''

''ఒక పెళ్లి చెయ్యడానికి వెయ్యి అబద్ధాల వరకూ చెప్పొచ్చు అని శాస్త్రం చెప్తోంది. ఈ అందాలరాశి కోసం నేను చెప్పింది ఒకే ఒక అబద్ధం. అయినా చెప్పాను కదోయ్! అవి నెగ్లిజిబుల్ ఇన్సిడెంట్స్! ఒకటి రెండుసార్లు ఏవో చిన్న పొరపాట్లు జరిగాయి. రామాయణంలో పిడకల వేటలా ఇంత మంచి తరుణంలో అవన్నీ ఎందుకు?''

''అహా! అవన్నీ ఇప్పుడే చెప్పి తీరాలి. ఆ కళ్లలోని ఆత్రం గ్రహించాను కాని అలా దూరంగా కూర్చునే చెప్పండి''

''తప్పదా?''

''తప్పదు. అదిగో దగ్గరకి జరుగుతున్నారు. గుడ్! అలా ఎడంగా కూర్చునే చెప్పండి''

''ఆ శృంగార చేష్టలన్నీ చెప్పాలంటే మొహమాటంగా ఉంది భారతీ. ఎట్లా చెప్పేది?''

''మరేం పర్వాలేదు. పరాయి పిల్లతో సరస సల్లాపాలకి మొహమాటం లేదు కానీ ఇప్పుడు చెప్పడానికి మొహమాటం అడ్డువస్తోందా?''

''సరే చెప్తాను. కానీ నీ ఒడిలో తల పెట్టుకుని పడుకుని చెప్తాను''

''అబ్బా! ఆశ! అదేం కుదరదు''

''ఆ రోజు లాబ్‌లో మేం ఇద్దరమే- అంటే నేనూ కల్పనా మాత్రమే మిగిలాం''

''మిగిలాం ఏమిటి? కావాలనే ఉండిపోయుంటారు''

''అదిగో! మధ్యలో నువ్వలా అడ్డు తగిల్తే చెప్పను''

''సరే అడ్డు తగలను. చెప్పండి''

''నా మాటలు సరిగ్గా నీకు వినిపించవేమో ఇంత దూరంలో కూర్చుంటే. కాస్త దగ్గరగా వచ్చి చెప్పనా?''

''నాకేమీ చెవుడు లేదు. అక్కడే కూర్చుని చెప్పండి''

''కల్పన అతిలోక సుందరిలా ఉండేది. ఆరోజుల్లో ఆమె చూపు ప్రసరిస్తే చాలనుకుని తహతహ

## అమీషా సిన్సియారిటీ!

ఈమధ్య అమీషా పటేల్- చిన్న నిర్మాతల్ని సతాయిస్తోందని, బోల్డంత పోజులు కొడుతోందని, పారితోషికం స్ట్రిక్టుగా వసూలు చేస్తుందని - ఇలా రకరకాల చెప్పుకోవడం గురించి బాలీవుడ్‌లో బోల్డన్ని కబుర్లు గాల్లో షికారు చేయడంపై మాట్లాడుతూ- నేను ఏరోజూ పోజులు కొట్టలేదు, కొట్టను. నేను ఓ సినిమాని బాగా ఆలోచించి ఒప్పుకుంటాను. ఒప్పుకున్నాక దాన్ని ఫినిష్ చేస్తాను. కానీ మధ్యలో వదిలేయను. నా గురించి గిట్టని వాళ్ల ప్రచారం ఇదంతా- అని తేల్చి పారేసింది.



కుని తహతహలాడేవారు చాలా మంది. ఆరోజు ఆమె ముఖం చాలా అందంగా కనిపించింది. రెండు చెంపల్నీ అరిచేతుల్లోకి తీసుకుని నుదుటి మీద ముద్దు పెట్టుకున్నాను- అనాలోచితంగా''

''ముందుగా ప్లాన్ చేసుకున్న ప్రకారమే అయి వుంటుంది. 'అనాలోచితంగా' అనడం ఎందుకూ?''

''మళ్లీ అడ్డొస్తున్నావ్? నీ ముఖం కూడా ఎలా ఎర్రబారిందో చూస్కో''

''మీరు కానీయండి. మధ్యలో నా ముఖం గూర్చి వ్యాఖ్యానాలు అనవసరం''

''కోపగించుకుంటుందనుకున్నాను. కానీ, అమాంతంగా నన్ను వాటేసుకుని 'అక్కడ కాదు ముద్దుపెట్టుకోవలసింది- ఇక్కడ' అంటూ పెద వులందించింది''

''నంగనాచి! ఎప్పటి నుంచి మీ మీద కన్నే సిందో?''

''అదిగో మళ్లీ...''

''పర్వాలేదు, చెప్పండి''

''అలా కొన్ని నిముషాలుండిపోయాం. భలే థ్రిల్ కలిగిందిలే''

''........''

''వింటున్నావా?''

''ఊఁ''

''మరో రోజు 'ఇంట్లో ఒంటరిగా ఉన్నాను. ఒక్కసారి రారూ?' అంటూ ఫోన్ చేసింది''

''తమరు వెంటనే బయలుదేరుంటారు''

''ఆ రోజూ అదే సీన్ మళ్లీ''

''అంటే, ఆరోజు కూడా ఒకరి పెదవుల్ని ఒకరు అలా కరుచుకుంటూనే ఉండిపోయారా? ఏం పాపం? మరి కొంత అడ్వాన్సు అవలేకపో యారా?''

''అయ్యేవాళ్లమే! కానీ కల్పన స్నేహితులిద్దరు తగలడ్డారు''

''ఛ! చెప్పడానికి సిగ్గనిపించడం లేదూ?''

''ఆ మాట ముందే చెప్పాను. 'పర్వాలేదు చెప్పండి' అంటూ నువ్వే ప్రోత్సహించావ్''

''ఇలా ఎన్నాళ్లు నడిచింది మీ ప్రేమాయణం? ఆ ప్రేమమూర్తి తనని పూర్తిగా అర్పించేసుకుందా అయ్యగారికి ఓ మంచిరోజు చూసి?''

''ఎవరు?''

''అదే, ఆ భువనైక మోహన వనితా రత్నం- కల్పన''

''కల్పన అంటే...?''

''ఆ వర్ణన చాలదనుకుంటే ఇంకా ఎలా వర్ణిం చాలో తమరే సెలవియ్యండి. పోనీ జగదేక సుందరి అననా?''

''అది కాదు నా ఉద్దేశం. 'కల్పన' అనే పదానికి లిటరరీ మీనింగేమిటి?''

''కల్పన- అంటే కల్పించబడినది''

''ఎగ్జాట్లీ! నీ కోసమే కల్పించబడినది''

''నా కోసమా?''

''నీ కోసం కాకపోతే నీ ఎక్కిళ్లు తగ్గించడం కోసం సృష్టించబడిన కేరక్టర్! అంతే''

''అంటే, మీరు చెప్పిన కల్పన కథంతా కల్పి తమా?''

''హండ్రెడ్ పర్సంట్! నేను సర్వదా, సర్వదా ప్రవరాఖ్యుడి ప్రియ శిష్యుణ్ణే. ఎర్రబారిన నీ ముఖం మీద ఒట్టు. నీ ఎక్కిళ్లు తగ్గించాలని అలా చేసాను. చూడు, ఎక్కిళ్లు పూర్తిగా తగ్గిపో యాయి''

''అవును సుమండీ, నేను గమనించనే లేదు''

''ఎక్కిళ్లతో బాధపడుతున్న మనిషికి సడెన్‌గా ఉద్వేగం కలిగిస్తే ఎక్కిళ్లు పోతాయని కూడా అధ ర్వణ వేదంలో ఉంది తెలుసా?''

''యూ ఆర్ రియల్లీ స్వీట్ అండ్ గ్రేట్''

''కోపం పోయిందిగా! ఇక దగ్గరకు రావచ్చా?''

''రసాస్వాదనకు అర్థింపులూ, అభ్యర్థనలూ ఉండకూడదని ఎనిమిదో అధ్యాయంలో ఉంది''

''నేను చూడనే లేదుస్మీ''

''అయితే ఇదిగో! మీ భా-రతి మీ పరిష్వం గంలో తనకు తానుగా ఒదిగిపోతోంది. గాలిపొరలకి కూడా మధ్యలో తావుండకూడదు మరి''

☆


# ఉత్తర భారత యాత్రలు

| | | Frequency | Fare Rs. |
|---|---|---|---|
| 1. | Delhi-Vaishno Devi-Dalhousie-Amritsar-Kullu-Manali-Delhi. | Every Mon. | 5,000/- |
| 2. | Delhi-Shimla-Kullu-Manali-Rohtang pass-Chandigarh-Kurukshetra-Delhi. | Every Friday | 3,500/- |
| 3. | Delhi-Jaipur-Ajmer-Pushkar-Agra-Delhi *(By A/C Coach)* | Every Mon. | 2,000/- |
| 4. | Delhi-Mussoorie-Haridwar- Rishikesh-Lakshman Jhoola-Delhi | Every Tue./Fri. | 1,200/- |
| 5. | Delhi-Badrinath- Kedarnath-Delhi | Every Mon./Fri. | 4,200/-* |
| 6. | Delhi-Badrinath-Kedarnath Gangotri-Yamunotri-Delhi | Every Friday | 6,500/-* |
| 7. | Delhi-Mathura-Agra-Allahabad-Varanasi-Sarnath-Gaya-Bodh Gaya-Ayodhya-Delhi | 1st & 3rd Saturday | 5,700/-* |

Fare includes twin sharing room accommodation, transport and guide services. We are running L.F.C tours for all Bank employees. We arrange Hotel accommodation / food at all tourist destinations for Govt. employees availing LTC. All tours are by Super Deluxe buses, starting from our New Delhi Office. Contact our offices for advance reservations at **Mumbai Ph: 2432 6895, Chennai Ph: 2538 5253, Bangalore Ph: 226 2633, Vijayawada Ph: 257 6624. Vizag Ph: 254 1099.**

మీరు ఢిల్లీ వచ్చినపుడు
అధునాతన సౌకర్యములతో
నిర్మింపబడిన 100 రూములు గల
హోటల్ సదరన్‌లో బస చేయండి.
రుచికరమైన తెలుగు భోజనం మా
హోటల్లోని అమరావతి / సుప్రభాత్
రెస్టారెంట్లలో లభించును.

**HOTEL SOUTHERN :**

*Includes vegetarian food enroute

# SOUTHERN TRAVELS (P) LTD.

(Recognised by Ministry of Tourism, Govt. of India)
Serving since 32 years
ఢిల్లీలోని తెలుగువారి ప్రముఖ వాణిజ్య సంస్థ

**Head Office:** 18/2, Arya Samaj Road, Karol Bagh, New Delhi-110 005, Ph: 2573 9508, 2572 2210, Fax: 011-2575 1308. e-mail: southern@del2.vsnl.net.in.

No. 7, Mustafa Towers, Near Hotel Ayodhya, Lakdi-ka-pul, Hyderabad-500 004. Ph: 2330 7658. 2330 7933, Cell: 98490-03679, 98481-52883.